MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 14 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# నాగర్‌కర్నూల్‌లో చరిత్రాత్మక వరి ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో 28,705 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు
- రైతుల ఖాతాల్లో నిర్ణిత సమయంలో నేరుగా రూ.335 కోట్లు జమ
- 232 కొనుగోలు కేంద్రాలు , 142 మిల్లులకు ధాన్యం తరలింపు
- యాసంగిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు చేరవేయడంతో పాటు రైతుల కోసం నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తోందని ఈ విషయంలో అన్నదాతలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో తనతో పాటు అధికారులు పని చేశారని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలో 1 లక్షా 60 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, వ్యవసాయ శాఖ అధికారుల అంచనా

2లో

## రెండవ రోజు కొనసాగిన ఆర్టీఏ అధికారుల తనిఖీలు

గండిపేట్(క్రైం మిర్రర్): రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు ఆర్టీసీ అధికారుల తనిఖీలు ముమ్మరంగా కొనసాగాయి. లంగర్‌హౌస్, టిప్పుఖాన్ బ్రిడ్జీ వద్ద విద్యార్థులను తరలించే ప్రైవేటు స్కూల్ బస్సులను తనిఖీలు చేశారు. నిబంధనలను పాతర వేస్తున్న స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఫిట్‌నెస్ లేని 12 బస్సులను సీజ్ చేసి ఫిట్‌నెస్ లేని బస్సుల్లో విద్యార్థులను తరలిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని స్కూల్‌కు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. పలుమార్లు హెచ్చరించిన యాజమాన్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇవన్ని చూస్తు ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన నారేగూడ గ్రామస్తులు...!



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మైనింగ్, కార్మిక శాఖల మంత్రి గడ్డం వివేక్? వెంకటస్వామిని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం నారేగూడ గ్రామస్తులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి మాజీ సర్పంచ్ పర్మయ్య ,గ్రామస్తులు కిష్టయ్య, వెంకట్,దేవ్ కుమార్,శివకుమార్, ఈశ్వర్, భీమ్ రావు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాల సామాజిక వర్గానికి చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి దక్కడం ఆనందంగా ఉందన్నారు.మాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో నారేగూడ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి...!

**వ్యాధుల నియంత్రణకై అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం...!**

**వసతి గృహాలు,పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి...! జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్..!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్ అధికారులకు సూచించారు.గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.సందర్భంగా అధనపు కలెక్టర్ ఎం.సుధీర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో దోమ కాటు వల్ల మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్య లాంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు.సీజనల్ వ్యాధులపై ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించుకొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని అదేవిధంగా ముందస్తుగానే జ్వరము, దగ్గు, జలుబుకు సంబంధించిన మందులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య అధికారుల సూచించారు.ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి ఎలాంటి వ్యాధికి గురయ్యారో నిర్ధారణ చేసి మందులు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని,నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేస్తూ త్రాగునీటిని అందించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో మురుగు నీరు నిలవకుండా, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు




చేపట్టాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూనే ప్రజలను, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులను నివారించే అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో డాక్టర్లు, ఆశా వర్కర్లు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,సమాచార నిమిత్తం 9702705161 ను సంప్రదించవలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిటిడిఓ కమలాకర్ రెడ్డి,డిబిసిడిఓ ఉపేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్, వివిధ అనుబంధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్డీలో బిహార్‌కు చెందిన ముఖీయుల శిక్షణ

**గండిపేట్(క్రైం మిర్రర్):**

గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ జాతీయ సంస్థ(ఎన్ఐఆర్డిఅండ్‌పిఆర్)లో బీహార్ రాష్ట్రంలోని గ్రామ పాలన నాయకుల కోసం మూడురోజుల ప్రామాణిక శిక్షణ, అవగాహన పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీహార్ ప్రభుత్వ గ్రామ పంచాయతీలకు చెందిన 89 మంది ముఖీయులు(గ్రామ పంచాయతీ అధ్యక్షులు), బీహార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (బిఐపిఏఆర్డి) నుంచి వచ్చిన ముగ్గురు యువ నిపుణులు కలిపి మొత్తం 92 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వికేంద్రీకృత ప్రణాళిక పంచాయతీరాజ్ డాక్టర్ అంజన్‌కుమార్ భాంజా, సామాజిక సేవల ప్రదానం కేంద్రం(సీపీఆర్డీ అండ్ ఎస్ఎస్డీ), ఎన్ఐఆర్డిఅండ్ పీఆర్‌లో అసోసియేట్ ప్రొఫెసర్, అధిపతి, ఇతర ప్రముఖ అధ్యాపకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్ని దురై, డాక్టర్ ప్రత్యూష్ణ పట్నాయక్, డాక్టర్ అరుణజయమణి, అజిత్‌కుమార్‌సింగ్, తెలంగాణలోని కడ్తాల్ గ్రామ పంచాయతీకి మాజీ సర్పంచ్ జి.లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం లోని వీరంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేర్పించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అలాగే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని అందుకే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని వారు సూచించారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అరుణా శ్రీనివాస్ వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చింతకాయల శ్రీలతజంగయ్య, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కొత్త బలిజ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలవేలు, ఐకెపి సిసి లక్ష్మి,వి బికే మొగులయ్య, కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల జంగయ్య, బక్కని శ్రీనివాస్ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్‌లో చరిత్రాత్మక వరి ధాన్యం కొనుగోళ్లు

3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అయ్యిందని, రైతుల అవసరాలకు, విత్తనాల వినియోగానికి అవసరమైన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు మరియు నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో వరి పంటల సాగు ఈ సంవత్సరం గణనీయంగా పెరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా పెద్ద మొత్తంలో వరి ధాన్యం నేరుగా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని... అదే సమయంలో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామని కలెక్టర్ వివరించారు. అలాగే ముమ్ముందు రోజుల్లో కూడా అధికారులు, రైతుల సహకారం, సమన్వయంతో జిల్లాలో రైతులకు అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో 232 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాల నుండి నేరుగా జిల్లాలో ఉన్న 142 మిల్లులకు తరలింపు ప్రక్రియను పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా 10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, రానున్న రెండు మూడు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. యాసంగిలో వర్షాలు కురిసినప్పటికీ అందుకు ప్రత్యామ్నాయం ధాన్యం తడవకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు చివరి గింజ వరకు వడ్లను కొనుగోలు చేసి రైతులకు గతంలో కంటే ముందుగానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలను తాను సైతం ఆకస్మికంగా తనిఖీలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఈ విషయంలో రైతులు కూడా తమ తోడ్పాటునందించారని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. అన్నదాతల కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించిందన్నారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో స్వయంగా తాను పర్యటించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరుగుతోందని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. జిల్లాలో తాను పర్యటిస్తున్న సమయంలో రైతులు సైతం తమకు కొన్ని సలహాలు చేయగా వాటిని వెంటనే అమలు చేయడంతో పాటు రైతులకుఅవసరమైన సలహాలు, సూచనలు చేసినట్లు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య: డిఇఓ బిక్షపతి

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి**

**మండల విద్యాధికారి మల్లేశం**

**మునుగోడు ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరభ్యాసం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ (జూన్ 13) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగయిన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు.మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.. జిల్లా విద్యాధికారి బిక్షపతి, మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం పాల్గొని పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.జిల్లా విద్యాధికారి బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగయిన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ..మండలములో ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ప్రధానోపాధ్యాయుడు




సుంకరి భిక్షం గౌడ్,జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, పిఆర్ టియు మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి ఏం అన్నపురెడ్డి,,సతీష్,చంద్రమౌళి, విద్యాకమిటి చైర్మెన్ ఎండి షాహేద, ఉపాధ్యాయులు జయశ్రీ,అపర్ణ,భవాని,నవ్య,లక్ష్మీ ప్రసన్న, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రాజన్న ఎక్కడున్నా రాజే

**మునుగోడు ప్రాంత అభివృద్ధికి కంకణం కట్టుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**ప్రభుత్వ ఏర్పాటులో రాజగోపాల్ రెడ్డిది కీలక పాత్ర**

**పదవున్నా లేకున్నా ప్రజా సేవకుడు రాజన్న**

**మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపూర్, క్రైమ్ మిర్రర్ :** రాజు ఎక్కడున్నా రాజే అనే పదానికి రాజ్ గోపాల్ రెడ్డి నిదర్శనమని పదవులతో సంబంధం లేకుండా ప్రజాసేవలో ముందుండే నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ఉమ్మడి నల్గొండ జిల్లాల నుండి ఎమ్మెల్యేల గెలుపు కోసం, ఇటీవల జరిగిన ఎంపి ఎన్నికల్లో కీలక భూమిక పోషించింది రాజగోపాల్ రెడ్డి . తెలంగాణ ఏర్పాటు సమయంలో ఎంపీగా పార్లమెంట్లో తన తెలంగాణ నినాదాన్ని, తన గళాన్ని సోనియా గాంధీ కి తన సహచర ఎంపిలతో కలిసి వినిపించి తెలంగాణ ఏర్పాటులో భాగస్వామి అయ్యాడు. పదవులు ఉన్నా, లేకున్నా తన ప్రజా సేవ ఆగదని తెలంగాణ గడ్డమీద కెసిఆర్ ని ఓడించడానికి %ఽ% కాంగ్రెస్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. రాజన్న అభివృద్ధి, అందుబాటు అనే నినాదంతోనే మునుగోడు ప్రజల మధ్యే ఉంటూ నిరంతరం ప్రజాసేవలో భాగం అవుతారాని,ఆయనకు రాజకీయం అంటే పదవి గాని, అధికారం గానీ కాదనీ, ప్రజల పట్ల ఆయన



నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల ఆయన కలలే ప్రేరణగా నిలిచాయి. మంత్రిగా ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల తీర్చడంలో ముందు ఉంటాడని త్వరలోనే మునుగోడు ప్రాంతంలో డబుల్ రోడ్ల నిర్మాణానికి రూ .163.85 కోట్లు పంచాయితీ రాజ్ నిధులు ఆయన సిఫారసుతో మంజూరు అయ్యాయి అదే విధంగా మునుగోడు ప్రాంతంలో రాబోయే ముడేండ్లలో శివన్న గూడెం ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయబోతున్నారు. ఈ సారి మంత్రివర్గంలో మా రాజన్నకి స్థానం లభించకపోవడం మా అందరికీ కాస్త నిరాశ కలిగించినా, రాజన్న ప్రజల మనసు గెలుచుకునే విధంగా సుదీర్ఘకాలంగా తెలంగాణ కోసంసాగించిన పోరాటం, ప్రజాసేవా పట్ల చూపించే నిబద్ధత , రాజన్న నేతృత్వం పట్ల మాకు అపారమైన విశ్వాసం పెంపొందించింది. రాజన్న ఆత్మవిశ్వాసం, అసలైన నాయకత్వ లక్షణాలు ఎల్లప్పుడూ మాకు ప్రేరణ. మన రాజన్న తిరిగి ఇంకా గొప్ప స్థాయికి ఎదగడం అనివార్యం.

# బంజారాయి భూములకు పట్టాలివ్వాలని తాసిల్దార్ వినతి

**కోదాడ జూన్ 13 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ: తమ్మర బండ పాలెం రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 39 లో బంజారాయి భూములలో వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద రైతులకు పట్టాలివ్వాలని శుక్రవారం గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా రైతులు మాతంగి ప్రసాద్ , వంగూరి ఏసుపాదం,



బండారు వెంకటనారాయణ, సంబంధిత రైతులు మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలు వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు ప్రభుత్వం అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లేమని అయినా ఫలితం లేదని తెలిపారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిరుపేదలపై దయతో పట్టాలి ఇప్పించాలని కోరారు దీనిపై తాసిల్దార్ స్పందిస్తూ ఈ భూములపై గతంలో పిఓటీ ఇష్యూ చేశారని దాని గురించి పూర్వాపరాలు తెలుసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర అధ్యక్షునిగా మహేష్ ఏకగ్రీవ ఎన్నిక

**జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా బాస మహేష్ ఏకగ్రీవ నియామకం....**

**తన ఎన్నికకు సహకరించిన ప్రతి సభ్యునికి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు....**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జన ప్రతిధ్వని వేదిక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా బాస మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన సభ్యులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ సభ్యులు తన పై ఉన్న నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల మహేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సభ్యుల సలహాలు సూచనలు తీసుకొని సమన్వయముతో సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బాస మహేష్ ఒక ప్రకటనతో తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి - ఏబీవీపీ




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి, అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నగర కార్యదర్శి వంశీ మాట్లాడుతూ.. విద్య వ్యాపారంగా తయారైందని, ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు, అధిక ధరలకు పుస్తకాలు విగ్రహించడం జరుగుతుందని.. దీంతో తల్లిదండ్రులు నానా అవస్థలు పడాల్సి వస్తోందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో విచ్చలవిడిగా అధిక ధరలకు పుస్తకాలు యూనిఫాంలో విక్రయిస్తున్నారు. నగరంలో కొన్ని పాఠశాలలకు అనుమతి లేకుండానే నడిపిస్తున్నారని వంశి ఆరోపించారు. ఎన్ని ఓ శంకర్ నాయక్ వెంటనే స్పందించి అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రైవేటు పాఠశాలలకు వ్యతిరేకంగా ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్‌నీ కలిసిన- రహీమ్ షరీఫ్



**సంస్థాన్ నారాయణపూర్,క్రైమ్ మిర్రర్:** వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్ర నాయక్ తెలంగాణ శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ హైదారాబాద్ లోని వారి నివాసంలో రామచంద్ర నాయక్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంఎల్‌ఏ గిరిజన బిడ్డ రామచంద్ర నాయక్‌నీ డిప్యూటీ స్పీకర్‌గా నియమించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం అన్నారు. శుక్రవారం తర్నికల్, కల్వకుర్తిలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తర్నికల్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీఓ శ్రీను హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సత్వరమే సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తాసిల్దార్ అన్నారు. కల్వకుర్తిలో 49 తర్నికల్లో 87 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో డీ. టీ.లు అనిత, రాఘవేంద్ర, ఆర్ఐ లు రవూఫ్, రోహిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నవీన్, శేఖర్, విష్ణు, లక్ష్మయ్య, జగదీశ్, జహంగీర్ లు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని అంగన్వాడీ పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మేడం ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. మరియు మొక్కలు నాటడం రెండున్నర సంవత్సరాల నుండి ఐదేళ్ల లోపు చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీలో ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని వివరించడం జరిగింది. క్రొత్త మెనూలో భాగంగా ఈరోజు ఎగ్ బిర్యానీ వండి చిన్నారులకు గర్భిణీ బాలింతలకు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి పాల్గొన్నారు మరియు గ్రామ సెక్రెటరీ వి పరమేష్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ జానకి మేడం సరస్వతి మేడం మరియు అంగన్వాడీ టీచర్స్ ఏ ఇందిరా బి అరుణ మరియు గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పెండింగ్ లో ఉన్న మోడ్రన్ దోబీగాట్లను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు .చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీ న చేపట్టే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు కరెంటు వాళ్ళ వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు నలపరాజు శేఖర్, రాములు, శేఖర్ ,వెంకటయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూసమస్యలు పరిష్కారం: తాసిల్దార్



**కోదాడ జూన్ 13 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం అవుతాయని కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ మున్సిపల్ మూడవ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్ 17వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల రాధాకృష్ణ లు అన్నారు కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ భూ భారతి చట్టంలో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించిందని అన్నారు. భూమి సమస్యలు ఆర్డిఓ, తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు ఇచ్చిన తర్వాత రశీదు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుండి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజేష్ , జగదీష్ ,సీనియర్ అటెండర్ శశిధర్ బిజెపి నాయకులు కలగాల నారాయణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లు ప్రసాద్, మందరపు అనంత రాములు గ్రామ డీలర్లు యర్రా ప్రసాద్ ,కోదాటి వెంకటేశ్వరరావు లచ్చిమాల ఏడుకొండలు, వెన్నబోయిన సుభాసిని గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో క్రీడా పోటీలు



**గుండాల క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా:** హాకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలో నాలుగవ తరగతిలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతాయని మండల విద్యాధికారి అగ్గి రాములు తెలిపారు. ఈ పరీక్షల్లో పాల్గొనడానికి గల అర్హతలు 01.09.2016 నుండి 31.08.2017 తేదీ లోపల జన్మించి ఉండాలి ఈనెల 7 నుండి ఆన్లైన్లో విద్యార్థులు తమ పేరును రిజిస్ట్రేషన్ ఈ సెట్ tqss.telangana.gov.inలో వివరాలను అప్లై చేసుకోవాలి.. ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ఈ క్రింద తెలిపిన పోటీలు నిర్వహించబడతాయని 1)30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ 2) స్టాండింగ్ బ్రాడ్ జంప్ 3)800 మీటర్స్ రన్నింగ్.4) 6ఐ10 మీటర్స్ షటిల్ రన్. 5) మెడిసిన్ బాల్ పుట్ .6) వర్టికల్ జంప్ 7) ఫ్లెక్సీబులిటీ అండ్ మెడికల్ టెస్ట్.17 తేదీన ఉదయం 9:30 గంటలకు గుండాల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పై పోటీలను నిర్వహించబడతాయని తెలిపారు.

# డా ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిజిటల్ క్లాస్ ప్రారంభించిన జడ్పీ సీఈవో శోభారాణి






**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ వారి సొంత నిధులతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ కి సంబంధించిన స్మార్ట్ టీవీలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో శోభారాణి హాజరై ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీసీఈఓ ఎన్ శోభారాణి, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా. ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో శోభారాణి మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా స్మార్ట్ టీవీలతో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో తల్లితండ్రులు డబ్బులు లేకపోయిన గవర్నమెంట్ స్కూల్ పై వున్నా అపోహలతో పిల్లలను ప్రైవేట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని ఇకనైనా తల్లితండ్రులు అపోహలు మానుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగస్వాములైన ర్యాకల శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ప్రతీ మండలానికి ఒకరు దాతలు ఇలా ముందుకు రావాలని అన్నారు. వారు చేసే సేవ కార్యక్రమాలను అభినందిస్తూ వారిని శాలువా తో సన్మానించారు. ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏ విధమైన సహాయం కోరిన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల పరిషత్ అధికారి శ్రీనివాస్,మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రాథమిక ఉన్నత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంపీఓ. దినకర్, తాజ్ పూర్ గ్రామ పంచాయతీ సెక్రటరి వెంకటేష్, పాఠశాల చైర్మన్ ఓరుగంటి రమ్య, తాజ్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్పల్లి నరేందర్

క్రైమ్ మిర్రర్ శంషాబాద్: సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు నింపుతాయని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ అన్నారు. శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాతం రాయి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటయ్య ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం మరియు పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను చక్కటి నిర్వహణతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ సునీత దయానంద్ తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ షాపులలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ తనిఖీలు

**వ్యాపార షాపుల్లో బాల కార్మికులు పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము....**

**శ్రీనివాసరావు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్...**



దేవరకొండ టౌన్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ లో శుక్రవారం రోజు అన్ని వ్యాపార షాపుల లో శ్రీనివాసరావు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ తన బృందంతో తనిఖీ లు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ప్రతి షాప్ యజమాని లేబర్ లైసెన్స్ లు తప్పకుండ తీసుకోవాలని అలాగే షాపుల్లో పనిచేసే కార్మికులు లేబర్ ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలి అని అన్నారు. ఎవరైనా షాపుల్లో చిన్న పిల్లల ను బాల కార్మికులకు పనిలో ఉంచుకుంటే లేబర్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో పోతురాజు రాజేష్, చైల్డ్ ప్రొటెక్షన్ వర్కర్స్, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ సర్కార్ యాదవులను చిన్న చూపు చూస్తుంది

సంస్థాన్ నారాయణపూర్, క్రైమ్ మిర్రర్: రేవంత్ సర్కార్ యాదవులను చిన్న చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యాదవులకు రాష్ట్రంలో 22 లక్షల ఓట్లు ఉన్న ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని పేర్కొన్నారు. ఆనాడు ఎన్టీఆర్ వైఎస్ఆర్ కెసిఆర్ ప్రభుత్వంలో యాదవులకు గుర్తింపు ఉంది నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి హయాంలో బీసీ వర్గానికి చెందిన యాదవులను గుర్తించకుండా అనగదొక్కడానికి ప్రయత్నిస్తున్నారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి కేటాయించి యాదవులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పార్టీ పదవులలో బీసీలకు న్యాయం జరిగిన యాదవులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారూ.

# జిల్లాలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతం నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా పండగ వాతావరణం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమ ఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిగా నిర్వహించారని తెలిపారు. అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్పే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.

# ప్రవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడిపై ఎంఈఓ కు ఫిర్యాదు

**ప్రవేట్ స్కూల్స్ కు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు**



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) : ప్రవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజు దోపిడిని అరికట్టాలంటూ బాలాపూర్ ఎంఈఓ కృష్ణకు వినతి పత్రం అందజేసిన బీజెపి నేతలు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్, గాయత్రి స్కూల్ లాంటి అనేక ప్రైవేట్ పాఠశాలలో దోపిడి కొనసాగుతుందని బడంగ్ పేట్ కార్పొరేషన్ భారత జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు పేద ప్రజలను దోచుకుతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో పుట్టగొడుగుల ప్రవేట్ స్కూల్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్టు ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీని పై చర్యలు తీసుకోవాలని అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప చర్యలు ఎక్కడ తీసుకోవడం లేదని, బాలాపూర్ మండలంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, నవారు శ్రీనివాస్ రెడ్డి, వరికుప్పల వెంకటేష్, బ్యాంకు డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి, మంగపతి నాయక్, అంతడుపుల మహేందర్, క్యార గారి అరవింద్, స్వీకృత్ రెడ్డి, తోట ఆరేందర్ రెడ్డి, బంగారు సుమన్, చైతన్య, శివారెడ్డి, కిరణ్ రాజ్, ప్రవీణ్ గౌడ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య...!

**విద్య పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి.**



కేశంపేట (క్రైమ్ మిర్రర్): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్, విద్యాశాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పేద విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించి,పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది కాబట్టే నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని విద్యార్థులకు సకల సౌకర్యాలను అందజేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందని, పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని ఇది విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కావాలంటే ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దోమల నివారణ కోసం "వన్డే వన్ వార్డ్" కార్యక్రమం

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలతో శుక్రవారం కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్టు కె. వెంకటేశ్వర్లు, ఏఈ తేజశ్రీ, సూపర్వైజర్లు డి. నరసింహులు, సిహెచ్. నరేష్ స్వామి,"వన్డే వన్ డివిజన్" కార్యక్రమంలో భాగంగా "సర్కిల్ కూకట్ పల్లి లో ఉన్నటువంటి మూడు ఎంటమాలాజీ ఏ ఎల్ ఓ యూనిట్ల సిబ్బందితో" కలిసి శుక్రవారం కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ ఇంటింటికి వెళ్లి దోమల నివారణ కోసం పనిచేసే ఏ ఎల్ ఓ బృందాలను తనిఖీ చేశారు. జలవాయు విహార కాలనీ లోని దోమలు ఎక్కడ పెరుగుతాయి, దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఇంటి యజమానులకు వివరించారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలోని ప్రతి ఇంటింటికి యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ప్రతి ఒక్కరు కూడా మన ఇంటి పరిసరాలలో మన ఇంటి లోపట గాని మన ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి తనిఖీ చేసుకోవాలి, నీటి నిల్వలు ఉన్న పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచవలని, వారం రోజుల కంటే ఎక్కువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టే ఆస్కారము ఉన్నది కాబట్టి వారానికి ఒకసారి తనిఖీ



చేసుకొని మరల నీటిని నింపుకోవాలని తెలియజేశారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ ఫీవర్, మలేరియా, చికెన్ గునియా, బోధకాలు, మెదడు వ్యాపు, మొదలగు వ్యాధులు వస్తాయని, కాబట్టి మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మన కాలనీలకు వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలవాయు విహార్ కాలనీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు గౌరవం కల్పిస్తుంది

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం గుర్తిస్తుందని వారికి తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీలను రమేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. త్వరలో డివిజన్ నియోజకవర్గం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు బండి రమేష్ తెలిపారు. ఈ కమిటీల్లో సీనియార్టీకి సిన్సియార్టీకి ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎవరు నిరుత్సాహపడవద్దన్నారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మూడు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి కోలుకున్న పార్టీ కార్యకర్త బాబ్జికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ లక్ష 75 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు.


# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కుట్టుమిషన్ డే వేడుకలు...

**మనిషి హుందాతనం పెంచి, అందంగా తయారు చేయడం టైలర్ గొప్పతనం...**

**బీసీ సంక్షేమ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్...**

**దేవరకొండ టౌన్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ కుట్టుమిషన్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టైలర్ వృత్తిలో ఉన్నటువంటి కొంతమంది ప్రముఖులను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బట్టలను మనుషులకు అవసరమయ్యే విధంగా మలిచి ఒక నైపుణ్యంతో తయారు చేసేటువంటి శక్తి కేవలం టైలర్లకు మాత్రమే ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యెన్విటి, అప్పం వీరయ్య,చెరిపల్లి జయలక్ష్మి, పొన్నం వెంకటేష్, మేరీ సంఘం అధ్యక్షుడు గణేష్, సురేష్, పానుగంటి సురేష్, గండూరి లక్ష్మణ్, మాకం చంద్రమౌళి, లౌద్య భాష నాయక్, గోపి నాయక్,కొప్పు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.





# వరిగుంతం వారి పెండ్లికి హాజరయిన బిఎస్పి నేతలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 13:** నర్సాపూర్ నియోజకవర్గ రిపోర్టర్ వరిగుంతం శంకర్ కుమారుడి భగత్ తేజ వివాహ వేడుకలకు బిఎస్పి పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ నేతలు హాజరు అయ్యారు. వెల్దుర్తి లోని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాలులో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి క్రిస్టియన్ సంప్రదాయ ఆచారాల ప్రకారం ఫాస్టర్లు వధువు వరులకు ఆశీర్వదించి పెళ్లి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో క్రిస్టియన్ సంప్రదాయం పాటలను పాడి, ప్రార్థనలు చేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు రవి గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ల జానార్దన్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె. పవన్ కుమార్, హత్నూర మండల అధ్యక్షుడు యాదగిరి, వెల్దుర్తి అధ్యక్షుడు కుమార్, బిఎస్పి నాయకుడు రవి మరియు బంధు మిత్రులు భారీఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మహేష్ పుట్టిన రోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన సహా పాత్రికేయులు**



**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మనం విలేఖరి మహేష్ పుట్టిన రోజు సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని మీడియా ఆఫీస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, సేవా తత్పరులు దాసరి రాహుల్ ప్రదీప్, కూకట్ పల్లి విలేకరులు ఇప్ప రాకేష్, బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, మారుతి సాగర్, అనిల్ యాదవ్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# నోట్ బుక్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ

**రామడుగు, క్రైమ్ మిర్రర్:** వన్నారం గ్రామంలో శుక్రవారం రోజున పాఠశాల ప్రారంభం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో సాఫ్ట్వేర్ ఉద్యోగి గాజుల శ్రీనివాస్ 10,000 విలువగల నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నోట్ బుక్స్ పంపిణీ చేసిన రామడుగు మాజీ ఎంపీపీ జవాజి హరీష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గత సంవత్సరం నోట్ బుక్స్ తో పాటు వంట పాత్రలు అందజేశారు మా పాఠశాలకు ఇంత సేవ చేస్తున్నందుకు మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుంట ఓం ప్రకాష్, గుత్తూరి శ్రీనివాస్, పొన్నాల అజయ్, రవీందర్,లక్ష్మయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలి

**వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు**



**వాజేడు, జూన్ 13,(క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల ధర్మవరం గ్రామ సమీపంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల పట్టా ల్యాండ్ ఇసుక క్వారీలో అక్రమంగా ఆరు మీటర్ల నుండి ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్న ఇసుక కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం నాయకులు శుక్రవారం ఇసుక క్వారిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ చట్టం ప్రకారం సుమారు రెండు మీటర్ల లోతు వరకు ఇసుకను తీయాలని ప్రభుత్వం అనుమతులు ఇస్తే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగ ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, దీనివలన గోదావరి ఒడ్డున ఆనుకుని ఉన్నటువంటి పంట పొలాలు గోదావరి వరదలు వచ్చినప్పుడు వరదలకు కొట్టుకుపోయే పరిస్థితులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం సుమారు వందల ఎకరాలలో ఒడ్డు కొట్టుకుపోయి ఇసుక మేటలలో కలిసిపోతున్నాయని, కావున ఉన్నతాధికారులు తక్షణమే ధర్మారం ఇసుక క్వారిని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను తీసే విధంగా చూసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య, మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, ధర్మవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, మండల కోశాధికారి పానెం సురేష్, రాష్ట్ర నాయకులు అల్లి సూరిబాబు, బొల్లె సూర్యం, బొల్లె శ్రీరాములు, వాజేడు మండల ఉపాధ్యక్షుడు తునూరి రఘుబాబు, సంఘం యువ నాయకులు బొల్లె దేవ, అయ్యవారిపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గార రాంబాబు, దర్ర రమేష్, పాల్గొన్నారు.

# పేదల జోలికొస్తే ఖబర్దార్..

**శాతం రాయి మాజీ ఉపసర్పంచ్ భవాని మల్లేష్**

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** పేద ప్రజలు సంవత్సరంలో పాటు జీవనం సాగిస్తున్న దుకాణాలను కూల్చివేయడం ఖబర్దార్ అని. శాతం రాయి మాజీ ఉపసర్పంచ్ భవాని మల్లేష్ అన్నారు. శుక్రవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శాతం రాయిలో. రోడ్డుపై ఉన్న పలు దుకాణాలను శంషాబాద్ మున్సిపాలిటీ అధికారులు కుల్చుడంతో అక్కడికి చేరుకున్న మల్లేష్ మీడియాతో 30 సంవత్సరాల ఇక్కడ చిరు వ్యాపారులపై మున్సిపాలిటీ అధికారులు కూల్చివేయడంపై తీవ్ర అసహనాన్ని ఆయన వ్యక్తం చేశారు అధికారులకు దమ్ము ధైర్యం ఉంటే శాతం రాయి గ్రామం లో ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని. నిరుపేదలపై అధికారులు చర్య తీసుకోవడంపై ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మరోసారి ఇలాంటి కూల్చివేతలకు పాల్పడితే తీవ్ర పర్ణమాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు

# పొన్నగుట్ట మల్లికార్జున డైరీ ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోని పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ పొన్నగుట్ట డైరీ పాలకేంద్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రైతులు సమిష్టి కృషితో ఏ పని చేసినా అది సద్వినియోగం అవుతుందని తెలిపారు పొన్నగుట్ట ఏపీఓలో 641 మంది సభ్యులు సభ్యత్వాలను తీసుకోవడం జరిగింది ప్రతి ఒక్క సభ్యుడు 2000 రూపాయల చొప్పున వాటాదనాన్ని చెల్లించడం జరిగింది. ఈ చెల్లించిన వాటాదనంతో పొన్నగుట్ట డైరీ ఎపిఓ వారు పాల సేకరణ కేంద్రం ను మరియు దాన కేంద్రంను దీనితోపాటు రైతులకు విస్తృతమైన సేవలు అందించడం కోసం ఇన్పుట్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ 12 లక్షల 82 వేల రూపాయలకు సమానమైన ఈక్విటీ గ్రాం టును నాబార్డు ద్వారా బిజినెస్ డెవలప్మెంట్ అసిస్టెన్సీ కొరకు వ్యాపార అభివృద్ధి కొరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈరోజు సుమారు 70 మందితో పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ పాలసేకరణ కేంద్రంలో 641 మంది కూడా రానున్న రోజుల్లో పాలను పోయడం జరుగుతుంది. ఈ పోషణ పాలతో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ బ్రాండింగ్ పేరుమీద మార్కెటింగ్ చేయడం జరుగుతుంది అలాగే వాటి విలువ ఆధారిత ఉత్పత్తులు పాలు, పెరుగు, నెయ్యి, పన్నీరు, లస్సి వీటితోపాటు ప్యాకింగ్ మిషన్ బల్క్ కూలింగ్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది... వీటికి సంబంధించిన పిఎం ఎఫ్ఎంఈ సబ్సిడీ స్కీములను ఎపిఓ ఉపయోగించుకోవాలని సూచించారు అలాగే పశువుల దాన కొరకు టిఎంఆర్ టోటల్ మిక్సర్ కలిగిన మొదలైన దానాలు నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి మాట్లాడుతూ ఏపీవో ద్వారా కూడా ఎపిఓ బిజినెస్ ఫ్యూచర్ ప్లాన్లు టిఎంఆర్ మిక్సర్ ప్లాంట్, ప్యాచరైజ్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎంలు, ఎస్ జయ ప్రకాష్ యం . దిలీప్ చంద్ర వీరితోపాటు ఎపిఓ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రమోషన్ ఇన్స్టిట్యూషన్ సీఈవో సంపత్ కుమార్, జనవికాస కోఆర్డినేటర్ రాజు, ఎపిఓ సీఈఓ రమ్య, పొన్నగుట్ట పిఓ సభ్యులు పాల్గొన్నారు,



# దేవరకొండ డిపోలో ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం, విద్యార్థులకు సన్మానం

**దేవరకొండ టౌన్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** టీఎస్ఆర్టీసీ దేవరకొండ డిపోలో శుక్రవారం రోజు ఘనంగా ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. డిపోలో ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఈ సందర్భంగా సత్కరించారు. ఉత్తమ కండక్టర్లు, ఉత్తమ డ్రైవర్లు, ఉత్తమ టిమ్ డ్రైవర్లు, ఉత్తమ మెకానిక్స్, ఉత్తమ శ్రామిక్ లకు ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు విద్యార్థులకు సన్మానం.....**

అదేవిధంగా, డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల విద్యా విజయాలను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్టీసీ డ్రైవర్ ఎం. శంకర్ నాయక్ కుమార్తె ఎం. నందు జేఈఈ మెయిన్స్‌లో 1956వ ర్యాంకు సాధించినందుకు, అలాగే బురానుద్దీన్ కుమారుడైన మహమ్మద్ ఫర్హాన్ 10వ తరగతిలో మండలంలోనే మొదటి ర్యాంకు సాధించినందుకు డిపో యాజమాన్యం ఘనంగా సత్కరించింది. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం. నందు, మహమ్మద్ ఫర్హాన్‌లను ప్రత్యేకంగా అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులందరూ పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల - డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

**రాజపేట, క్రైమ్ మిర్రర్:** రాజపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గవర్నమెంట్ కాలేజీ లేక సుమారుగా జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఐదు కేంద్రాలు ఉండగా 450 నుంచి 500 మధ్యలో విద్యార్థులు జూనియర్ కాలేజ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి పై చదువుల కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు ఐలయ్య వెంటనే స్పందించి గవర్నమెంట్ జూనియర్ కళాశాల%ఢ% డిగ్రీ కళాశాల వెంటనే మంజూరు చేయించాలని స్థానిక ఎమ్మెల్యే విద్యాశాఖ మంత్రులు, ఎనుముల రేవంత్ రెడ్డి కి తక్షణమే ఏర్పాటు చేయించి స్థలానికి అనుకూలంగా కూడా హైస్కూల్లో గాని రాజపేట ఏడు కోటర్ లో స్థలం ఉన్నది కావున తక్షణమే కాలేజీ మంజూరు చేయాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం పలు కాలనీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. 19వ డివిజన్ సెయింట్ మైఖేల్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు 10వ డివిజన్‌లోని బిలాల్ కాలనీలో అండర్ డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు, శ్రీధర్, తౌఫిక్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యార్థులకు బోధన అందించే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని,విద్యార్థులందరూ చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలని తహసీల్దార్ బుచ్చయ్య పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నావాబుపేట మండలం మాదిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాని తహసీల్దార్ బుచ్చయ్య పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ఉపాధ్యాయులకు తెలిపారు.అదే విధంగా మండలంలోని పలు రేషన్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఏదైనా లోటుపాట్లు జరిగితే కఠించరీలు తప్పవని రేషన్ డీలర్లకు సూచించారు.ఆయనతో పాటు ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



# మూసాపేట డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి





**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** మూసాపేట్ డివిజన్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్ లోని అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మూసపేట్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాలా నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కబీర్ నగర్ నాలా కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి దానిపై స్లాబ్ నిర్మించాలని అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్ల డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తెలపగ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు. ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు. అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం...!

- వివరాల నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి...!
- మాదిరెడ్డిపల్లి,ఆర్కతల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు తనిఖీ చేసిన ఆర్డీవో...!
- తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...! ఆర్డీవో వాసుచంద్ర...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సుల పేరిట ప్రభుత్వం ప్రజల వద్దకే రెవెన్యూ యంత్రాంగాన్ని పంపుతున్నదని ఆర్డీవో వాసుచంద్ర అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మాదిరెడ్డిపల్లి,ఆర్కతల గ్రామాలల్లో తహసీల్దార్ బుచ్చయ్య,డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ఆర్డీఓ వాసుచంద్ర తనిఖీ చేశారు.రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి,రైతులతో మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్ని దరఖాస్తులు వచ్చాయి,వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా..? అని తహసీల్దార్ బుచ్చయ్యను, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతని అడిగి తెలుసుకున్నారు.వివరాల నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని,సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సుల్లో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు.దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని ఆర్డీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజితరాణి,రాజు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్స్,సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు ఉమా, అశోక్ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

